విశాలాంధ్ర

ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని గంటాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యనందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినులు కోలాట నృత్యాలు, గీతాలాపనలతో అందరిని అలరించారు. అనంతరం ఎంఈఓను పాఠశాల సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి మల్లికార్జునరావు, పీసీ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

రంజాన్‌కు ముస్తాబైన ఈద్గాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని నంద్యాల ఒంగోలు హైవే వద్ద కల ఈద్గా మరియు కొంగలవీడు వద్ద గల ఈద్గాలో నమాజు సందర్భంగా ముస్తాబయింది. ఈ సందర్భంగా నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ టపావలి తన సిబ్బందితో ఈద్గాలను శానిటేషన్, శుభ్రం చేయించారు. పోలీసులు ఈద్గా వద్ద నమాజ్ సమయంలో ప్రతిష్టమైన బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

యర్రగొండపాలెంలో ఉద్రిక్తత

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రోడ్ షోలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న బాబు

- రోడ్ షోను అడ్డుకునే ప్రయత్నం చేసిన మంత్రి సురేష్
- నివారించిన పోలీసులు
- వైసీపీ దళితులకు ఏమి చేసిందని ప్రశ్నించిన చంద్రబాబు
- పశ్చిమ ప్రాంత అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది
- అధికారంలోకి రాగానే మంత్రి ఆక్రమించిన ఆస్తులు స్వాధీనం చేసి పేదలకు పంపిణీ చేస్తా
- వచ్చే ఎన్నికల్లో ఎరిక్షన్ బాబే ఎమ్మెల్యే అభ్యర్థి
- ఇక్కడ సురేష్‌కు ఎమ్మెల్యేగా పోటీ చేసే దమ్ముందా..
- వర్షాన్ని లెక్కచేయకుండా సాగిన రోడ్ షో

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో మూడు రోజుల పాటు చంద్రబాబునాయుడు చేపట్టిన రాష్ట్రానికి ఇదేమికర్మ చివరి రోజు ఉద్రిక్తతకు దారితీసింది. గతంలో దళితుల పట్ల చంద్రబాబునాయుడు అనుచితంగా వ్యవహరించారంటూ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. మంత్రే స్వయంగా నల్లబట్టలు ధరించి రోడ్డుమీదకు వచ్చి చంద్రబాబు రోడ్ షోను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పటికే తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసులు ముందుగానే గ్రహించి మంత్రి ఆదిమూలపు సురేష్, వైసీపీ నాయకులను అక్కడి నుంచి పంపించగలిగారు. మార్కాపురం నుంచి యర్రగొండపాలెం చేరుకున్న చంద్రబాబునాయుడు మొదటిలో ఉన్న మంత్రి కార్యాలయంపై కొంతమంది రాళ్లు రువ్వారు. చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై కూడా రాళ్లు, చెప్పులు విసిరారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఒకపక్క వర్షం, మరోపక్క నిరసనల మధ్య చంద్రబాబునాయుడు రోడ్ షో ముందుకు సాగంది. ముందు రోజు రాత్రి మార్కాపురంలో బస చేసిన చంద్రబాబునాయుడు ఉదయం మార్కాపురంలో రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కౌలు రైతుల గురించి ప్రస్తావించారు. తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులను పూర్తిగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. గతంలో రైతులకు సబ్సిడీ క్రింద యాంత్రీకరణ, గిట్టుబాటు ధరలు ఇతర

మార్కాపురంలో అన్నదాతల ఆత్మీయ సమావేశంలో బాబు

రైతుల ఆత్మీయ సమావేశానికి హాజరైన రైతులు

దివ్యాంగునితో మాట్లాడుతున్న చంద్రబాబు

జిల్లా నాయకులను అభినందిస్తున్న చంద్రబాబు నాయుడు

చంద్రబాబు మన్ననలను పొందిన కనిగిరి ఐటీడీపీ

సామాగ్రిని పంపిణీ చేశారని తెలిపారు. ప్రస్తుతం మారిన వాతావరణానికి అనుగుణంగా వ్యవసాయంపై అధ్యయనం చేసి రైతులకు ప్రయోజనం కలిగే విధంగా వ్యవసాయంలో కొత్త ఒరవడిని తీసుకొచ్చి రైతులను ఆదుకుంటామని చంద్రబాబు నాయుడు రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ఇన్సూరెన్స్ విషయంలో వైసీపీ ప్రభుత్వం అబద్దాలు చెప్పిందన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన సూచనలు మ్యానిఫెస్టోలో పెడతామన్నారు. 2014 ఆర్థిక ఇబ్బందులున్నా 1.5 లక్షల రుణమాఫీ చేశామని తెలిపారు. నాల్గవ, ఐదవ విడత రుణమాఫీ మొత్తం విడుదల కాకుండా జగన్ అడ్డుకున్నారని అన్నారు. రైతులతో సమావేశం ముగిసిన అనంతరం అక్కడి నుండి నేరుగా యర్రగొండపాలెం బయలుదేరి వెళ్లారు. యర్రగొండ పాలెంలో గాలి, జోరు వర్షం ఉన్నప్పటికీ దాన్ని లెక్కచేయకుండా రోడ్ షో నిర్వహించారు. జనం కూడా పెద్ద ఎత్తున రోడ్ షోకు సభా వద్దకు తరలివచ్చారు. మంత్రి ఆదిమూలపు సురేష్ చేసిన నిరసనపై చంద్రబాబు నాయుడు స్పందించారు. వైసీపీ ప్రభుత్వం దళితులకు ఏం చేసిందని ప్రశ్నించారు. విశాఖపట్నంలో సుధాకర్, డ్రైవర్ సుబ్రమణ్యం, నెల్లూరులో నారాయణ, కావలిలో కరుణాకర్, చీరాలలో కిరణ్, కడపలో దళిత ఉద్యోగినిపై అమానుషంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. కావాలనే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, ఉడత ఊపులకు ఎవరూ భయపడరని హెచ్చరించారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా జరిగిన అవినీతిని ఎండగట్టారు.

అక్రమాస్తులను స్వాధీనం చేసుకొని పంపిణీ చేస్తాం

నియోజకవర్గంలో మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అసైన్డ్‌మెంట్ భూములను ఆక్రమించుకున్నారని వీటిని తాము అధికారంలోకి రాగానే వీటిని స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. మార్కాపురంలో చోటా నయీంపై చర్యలు కూడా తీసుకుంటామని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసే అవినీతిని బట్టబయలు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్ బాబే

వచ్చే ఎన్నికల్లో యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎరిక్షన్‌బాబు పోటీ చేస్తారని చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఎరిక్షన్ బాబు మీద పోటీ చేసే దమ్ము ఇక్కడ ఆదిమూలపు సురేష్‌కు ఉందా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి ఎరిక్షన్‌బాబును గెలిపించుకోవాలని చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు.

జిల్లా నాయకులను అభినందించిన చంద్రబాబు

మూడు రోజులు పశ్చిమ ప్రాంతంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ పర్యటనలో భాగంగా గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో మూడు రోజుల పర్యటన విజయవంతంపై ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులను చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. పేరుపేరునా వారిని పలకరించి భుజం తట్టి అభినందించారు. మూడు రోజుల్లో చంద్రబాబు నాయుడు ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డితో పాటు దామచర్ల సత్య, శ్రీకాంత్, మన్నె రవీంద్ర, ఎరిక్షన్ బాబు ఇతర నాయకులను కూడా గత వారం రోజుల నుంచి చంద్రబాబు నాయుడు ఏర్పాట్లను దగ్గరుంచి పరిశీలించారు.

దళితులను అవమానించిన చంద్రబాబు - మంత్రి సురేష్

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దళితులను అవమానించే విధంగా వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పిన తరువాతే యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించాలంటూ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం యర్రగొండపాలెంలో రోడ్‌షోకు రానున్న చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకునేందుకు సురేష్ వైసీపీ నేతలతో కలిసి రోడ్డుమీదకు వచ్చారు. దళిత వ్యతిరేకి చంద్రబాబుకు నియోజకవర్గంలో పర్యటించే అర్హత లేదంటూ తెలిపారు. గతంలో దళితులు పరిశుభ్రంగా ఉండరన్నారు.

23న చేనేత ప్రగడ కోటయ్య విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని చేనేత సొసైటీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ ప్రగడ కోటయ్య విగ్రహ ఆవిష్కరణ ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని విగ్రహ కమిటీ అధ్యక్షులు కొండా వెంకట మోహన్‌రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు ఎస్ సంజీవ్ కుమార్, ఎంఎల్ సి మురుగుడు హనుమంతురావు పంచుమర్తి అనురాధ, పోతుల సునీత ఆఫ్కో చైర్మన్ గంజి చిరంజీవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి హైకోర్టు లాయర్ వై. కోటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని ఒక ప్రకటనలో తెలియజేసారు.

మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని కెల్లంపల్లి, పెద ఉల్లగల్లు గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని ఈవోపిఆర్‌డి పి ఓబులేసు శుక్రవారం ప్రారంభించారు.

ఈ చలివేంద్రాలు కెల్లంపల్లి గ్రామ సర్పంచి జమ్ముల గురువయ్య, పెదఉల్లగళ్ళు సర్పంచి జనమాల నాగేంద్ర పిచ్చయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈవోపీఆర్డి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు, బాటసారులకు, కార్మికులకు, రైతులకు, ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, మనోహర్, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని ఎస్. కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ లో ముందు జాగ్రత్త పంటలు గురించి రైతులకు అవగాహన కలిగించినట్లయితే కొంత మేలు జరుగుతుందన్న ఉద్దేశం కల్పించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ కొన్ని సూచనలు చేయడం జరిగింది. అవగాహన లేకుండా కొంతమంది రైతులు కెమికల్ మందులు వాడుతున్నారు. వాటిని నిరోధించేందుకు, భూసారం పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్నామన్నారు. నవధాన్యాల సాగు చేస్తే నేల సారవంతమవుతుందని ప్లకార్డుల ద్వారా తెలియజేశారు. రైతులు ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూస్తే నవధాన్యాల సాగు వల్ల మంచి దిగుబడి పొందేందుకు అవకాశం ఉంది. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేయాలని నేలతల్లి కాపాడుతూ, భూసారాన్ని పెంచుతూ ప్రకృతి నేస్తంగా వ్యవసాయం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ వెన్న. సంజీవరాణి కృష్ణారెడ్డి, పెద్దారవీడు మండలం ప్రకృతి విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు తొండెపు బుచ్చయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : మూడు తరాల విప్లవ కమ్యూనిస్టు, రైతు కూలీ పోరాటయోధుడు కామ్రేడ్ తొండేపు బుచ్చయ్య ఆశయాలు ముందుకు తీసుకుపోవడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తొండేపు బుచ్చయ్య రెండో వర్ధంతి శుక్రవారం ఒంగోలులోని మాదాల నారాయణ స్వామి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా జాలన్న మాట్లాడుతూ తొండెపు బుచ్చయ్య గారి జీవితమంతా రైతులు, రైతు కూలీల అభివృద్ధికి అంకితం చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతులను సంఘటిత పరిచారన్నారు. ప్రధానంగా సముద్ర తీరా ప్రాంతంలోని ఉప్పు రైతుల సమస్యల మీద పోరాటాలు చేశారన్నారు. 1996 సంవత్సరంలో పామూరు మండలం మోపాడు చెరువు తెగినప్పుడు ఆ ప్రాంతం కెళ్ళి ఆ ప్రాంతం ప్రజల పక్షాన పోరాటం చేశారన్నారు. దేవరంపాడు, ఉలిచి ప్రాంతాలలో రైతు సంఘాలను ఏర్పాటు చేసారన్నారు. తనకు 99 సంవత్సరాల వయసు వచ్చినప్పటికీ కూడా తన పని తనే చేసుకునేవారని, ఎంతో ఆదర్శవంతమైన జీవితం గడిపి నేటి తరానికి ఒక దిక్సూచిగా ఉన్నారని జాలన్న కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు పోదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాజశేఖర్, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి అంజయ్య, జిల్లా నాయకులు దారా సుబ్బారావు, పిడిఎస్ యూ మాజీ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్యామ్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు పద్మ, అమ్మాజీ, మహేశ్వరీ, పిడిఎస్‌యు నాయకులు సచిన్ పాల్గొన్నారు.

23న భీమనాథం హనుమారెడ్డి 82వ జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈ నెల 23వ తేదీ ఆదివారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగే ప్రముఖకవి, సీనియర్ న్యాయవాది భీమనాథం హనుమారెడ్డి 82వ జయంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డీన్ డి.వెంకటేశ్వ రరెడ్డి కోరారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టరును రాజాపానగల్ రోడ్డులోని ప్రకాశంజిల్లా రచయితల సంఘం కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రముఖ అభ్యుదయ కవి, చసాహితీ విమర్శకులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్వి సత్యనారాయణకు భీమనాథం హనుమారెడ్డి స్మారక సాహిత్య పురస్కారం -2023 ను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. అవార్డు క్రింద 10వేల నగదును బహూకరిస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు జిల్లాలోని సుప్రసిద్ధ కవులు డాక్టర్ యు. దేవపాలన, కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వివి శేషయ్య, బీఈడీ కృష్ణయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, వి.ఝాన్సీ దుర్గలకు హనుమారెడ్డి స్మారక ఆత్మీయ సాహిత్య పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అలానే జిల్లాలోని ప్రముఖ కవులతో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాహిత్య ఉపన్యాసంలో భాగంగా డాక్టర్ ఎస్.వి.సత్యనారాయణ అభ్యుదయ సాహిత్యం నాడు-నేడు అన్న అంశం మీద ప్రసంగిస్తారని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, విశిష్ట అతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి, ఆత్మీయ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలు

విశాలాంధ్ర-కంభం : ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలనీ, గ్రామానికి ప్రధాన ఆకర్షణగా నిలిచి వుంటాయని మండల విద్యాశాఖాధికారి బి.మాల్యాద్రి పేర్కొన్నారు. మండలంలోని కందులాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఫేర్వెల్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఎంఈఓ మాల్యాద్రి మాజీ ఎంఈఓ బైసాని.వెంకట రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సాహసం, సహకారం, జాలి, దయ, కరుణ, నాయకత్వ లక్షణాలను కలిగి ఉంటారనీ, తదనుగుణంగా గురువులు తర్ఫీదునిస్తారని అన్నారు. గత చరిత్ర వాస్తవాలను గమనిస్తే ప్రైవేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థులు డాక్టర్లుగానో, ఇంజనీర్లుగానో మాత్రమే స్థిరపడి ఉన్నారన్నారు.

ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కోవిలంపాడు సర్పంచి షేక్ బుజ్జి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసంలో ఉన్న ముస్లిం సోదరులకు మరియు ఆత్మీయులకు సుమారు వెయ్యి మందికి ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎస్‌పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఇఫ్తార్ విందుకు విచ్చేసిన ముస్లిం సోదరులకు, ఉపవాస దీక్షలు చేస్తున్న వారిని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో ఆయన సంతోషంగా గడిపారు. పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాసదీక్షలు ఎంతో పవిత్రంగా చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, వైసీపీ నాయకులు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, బలభద్రజాను, కాశింపీరా, అంకయ్య, మాజీ ఎంపీటీసీ నారాయణరెడ్డి, షేక్ సున్నా, షేక్ సమీర్, కోవిలంపాడు ఉప సర్పంచి టి బాబురావు, డాక్టర్ గౌష్, మాబు ఉన్నారు.

విధి రాసిన రెండు హృదయాల కథ 'రాధకు నీవేరా ప్రాణం'

విశాలాంధ్ర - ఒంగోలు: తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. వినోదంతోపాటు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోందనీ ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్స్‌ను అందిస్తూ అలరిస్తోం దన్నారు. జీ తెలుగు మరో కథతో మీ ముందుకు రానుందనీ, రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24న ప్రారంభం అవుతుందన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం అవుతుందన్నారు. జీ తెలుగులో ప్రారంభం కానున్న 'రాధకు నీవేరా ప్రాణం' తెలుగు ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని పంచబోతోందనీ చెప్పారు.

చంద్రబాబువి 420 రాజకీయాలు

- ఎమ్మెల్సీ పోతుల సునీత

విశాలాంధ్ర-ఒంగోలు : చంద్రబాబు నాయుడువి 420 రాజకీయాలని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సునీత మాట్లాడుతూ జిల్లా పర్యటనలో చంద్రబాబు నాయుడు జగన్ అభివృద్ధి పాలన ఓర్వలేక కడుపు మంటతో దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. చంద్రబాబువి వెన్నుపోటు రాజకీయాలన్నారు. మామ ఎన్టీఆర్ నుండి జూనియర్ ఎన్టీఆర్ వరకు వాడుకొని వదిలివేయటం చంద్రబాబు నాయుడుకు మాత్రమే తెలుసన్నారు. నాడు ఈధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.3,600 కోట్ల విలువైన పనులు చేసింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాత్రమే అన్నారు. జగన్ ఇచ్చిన మాట తప్పేవారు కాదన్నారు.ఈ కార్యక్రమంలో పోతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులను ఆదుకోవడం చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందని కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎర్రగొండపాలెంలో అన్నదాతల ఆత్మీయ సమావేశం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో జరుగుతున్న సమావేశంలో కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్ర భూపాల్ రెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం మీ వల్ల మాత్రమే సాధ్యమవుతుందని అదేవిధంగా పెద్ద చెర్లోపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోనికి తీసుకురావాలని రైతులకు గతంలో 90 సబ్సిడీ డ్రిప్ ద్వారా కల్పించే వారిని ఎస్సీ రైతులకు 100 శాతం రాయితీని అందించేవారని నేడు అది పూర్తిగా కనుమరుగు అయిందని రైతుల నాదుకోవాలంటే మరోసారి మీరు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని మా దేవుడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉగ్ర నరసింహారెడ్డిని కూడా మేము ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు నిరంతరం పనిచేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి , తెలుగు యువత అధ్యక్షులు కర్నాటీ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి యద్దనపూడి సాల్మన్ రాజ్, బొబ్బ తిరుపతిరెడ్డి, వెన్న రమణారెడ్డి గోన ప్రతాప్, గౌడ కట్ల హరికృష్ణ పాల్గొన్నారు.

ఈ విద్యాసంవత్సరం నుండి ఆంధ్రకేసరి యూనివర్సిటీ కార్యకలాపాలు

వీసీ మారెడ్డి అంజిరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : 2023124 విద్యాసంవత్సరం నుండి ఆంధ్రకేసరి యూనివర్సిటీ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఆవరణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలలు, పీజీ కళాశాలలు, ఇంజి నీరింగ్ కళాశాలలు ఇప్పటి నుండి ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలోకి వసాయన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 248 కళాశాలలు ఉన్నాయన్నార డిగ్రీలో చేరే విద్యార్థులకు ఆంధ్రకేసరి యూని వర్సిటీ సర్టిఫికేట్లు అందజేస్తుందన్నారు. విద్యార్థులకు పాత యూనివర్సిటీ నుండే సర్టిఫికేట్లు అందిస్తారని తెలిపారు. ఈ విద్యా సంవత్సం నుండి యూనివర్సిటీ పరిధిలో సైన్స్ కళాశాలతో పాటుగా, లా కళాశాలను తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంజినీరింగ్ కళాశాలను నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే పేర్నమిట్ట వద్ద యూనివర్సిటీకి కేటాయించిన స్థలంలో నిర్మాణాల కోసం ప్రభుత్వం నుండి ఈ పాటికే నిధులు అడగటం జరిగిం దన్నారు. క్రమేనా పూర్తిస్థాయిలో యూని వర్సిటీ కార్యకలాపాలు నిర్వహించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. యూని వర్సిటీ డీన్ డి.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రబీ ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రబీ ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. చెల్లింపులు కూడా త్వరగా జరిగేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి పోతుల సునీత, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య కూడా పాల్గొన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల వారీగా ఈ సమావేశంలో చర్చించారు. రైతు ఉత్పత్తి సంఘాలు చురుగ్గా సుస్థిరంగా పనిచేసేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఆరోమా ప్లాంటేషన్ పైనా రైతులు దృష్టి సారించేలా వారిలో అవగాహన పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. వచ్చే నెల రెండోవారంలో ఈ విషయంపై ప్రత్యేక సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులలో ఆసక్తి పెంచేందుకు మండల స్థాయి వ్యవసాయ అధికారులే ఆదర్శంగా నిలవాలని, ఈ దిశగా ప్రతి అధికారి ఒక ఎకరం ప్రత్యేకంగా సాగు చేయడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. పోతుల సునీత మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీల అభివృద్ధి, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సత్వర పంపిణీపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కౌలు రైతులకు అన్ని విధాలా అండగా నిలవాలని ఆమె సూచించారు. ఆళ్ల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడానికి ముందుగానే విత్తనాలు, ఎరువులపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదాసి వెంకయ్య మాట్లాడుతూ రైతులకు అన్ని వేళలా అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ సిబ్బంది కూడా రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు. కాగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రూ.5.86 కోట్లకు గాను కేవలం మరో రూ.3 లక్షలు మాత్రమే చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గ్లోరియా ఈ సందర్భంగా వివరించారు. రబీ సీజన్‌కు గాను ఈ నెల 1వ తేదీ నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని చెప్పారు. ఒక్కో ఎకరాకు 62 బస్తాల చొప్పున సేకరిస్తుండగా ఈ నెల 19వ తేదీన దీనిని 46 బస్తాలకు ప్రభుత్వం కుందించిందని తెలిపారు. గతంలో మాదిరిగానే సేకరించేలా అనుతివ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయగా ఎకరాకు 60 బస్తాల చొప్పున సేకరించడానికి ఆమోదం లభించిందని ఆమె వివరించారు. మత్స్యశాఖ ఏడీ ఉషాకిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం వేట నిషేధం కొనసాగుతున్నందున అర్హులైన కుటుంబాలకు మత్స్యకార భరోసా డబ్బులను వచ్చే నెల రెండో వారానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏపీసీఎన్‌ఎఫ్, రూపొందించిన ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే ద్రావణాలు, కషాయల తయారీ, వినియోగ వివరాలతో కూడిన పుస్తకాలను, నవధాన్యాల సాగు వలన రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు, భూసార పరిరక్షణ వివరాలతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీని వాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బేబిరాణి, ఆత్మ పీడీ అన్నపూర్ణ, ఏపీసీఎన్‌ఎఫ్ డీపీడీ సుభాషిణి, ఏపీఎం ఐపి పీడీ రవీంద్రబాబు, జిల్లా ఉద్యానవన అధికారి గోపీచంద్, ఎల్‌డిఎం యుగంధర్, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాల కులు ఉపేంద్ర, పాల్గొన్నారు.

మార్కాపురం తరలివెళ్లిన తెలుగు రైతులు

విశాలాంధ్ర-పామూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మార్కాపురంలో రైతుల సమస్యలు స్వయంగా తెలుసుకొనుటకు ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనుటకు పామూరు మండలం నుండి ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు, లక్ష్మీ నరసపురం ఎంపీటీసీ బొల్లా నరసింహ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో వెళ్లారు.

ఎమ్మెల్యే ఏలూరితో రైతుల ముఖాముఖి

విశాలాంధ్ర-పామూరు : మార్కాపురంలో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలోనికి విచ్చేసిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావును పామూరు మండల తెలుగు రైతు అధ్యక్షులు మనం మనం మనం మన్నం రమణయ్య మర్యాదపూర్వకముగా కలిశారు. కార్యక్రమంలో ఏలూరి నరసింహారావు, రాయి మధు, రాయవరపు నరసింహం, గోళ్ళ విజయ్, మల్లెల శ్రీనివాసులు, కొండా రమణయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు అర్హత ప్రామాణికం

- పట్టణ ఉప సర్పంచ్ వైవీ సాయికిరణ్

విశాలాంధ్ర-పామూరు : అర్హత ప్రామాణికముగా సంక్షేమ పథకాలను అందించడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని వైసిపి మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి చరణ్ అన్నారు. శుక్రవారం అంకాలమ్మ వీధి గడ్డమీద జగనన్న నువ్వే మా నమ్మకం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ అందుతున్న సంక్షేమ పథకాలను తెలుసుకుంటూ జగనన్న బొమ్మను గోడలపై అంటించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలను రూపొందించా రన్నారు. ఎస్టీ కాలనీలో అంగన్వాడి కేంద్రంను సందర్శించి గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారమును తెలుసుకున్నారు. రోడ్డు కాలువ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, ఓగురి ఏడుకొండలు పాల్గొన్నారు.

నూర్ భాష(దుదేకుల)లను ఆదుకోండి

టీడీపీ నేత చంద్రబాబుకు మస్తానయ్య విన్నపం

విశాలాంధ్ర-మార్కాపురం : రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబాటుతనానికి గురవుతున్నామని, కావున మీరు అధికారంలోకి రాగానే ప్రభుత్వ నామినేటెడ్ పదవులు ఇచ్చి తమను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరుతూ నూరు బాషా దూదేకుల బీసీ ముస్లిం సంక్షేమ సంఘం మార్కాపురం డివిజన్ అధ్యక్షులు దూదేకుల మస్తానయ్య ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మస్తానయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 18 లక్షలు, మార్కాపురం డివిజన్లో 60 వేల మంది నూర్ భాషాలు ఉన్నారని అన్నారు. వీరందరూ చిన్నచిన్న వృత్తులు చేసుకుంటూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. నూర్ బాషా, దూదేకుల సమస్యల పట్ల చంద్రబాబు సానుకూల దృక్పథంతో వున్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని మస్తానయ్య అన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : జగనన్న కాలనీ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సూచించారు. గృహ నిర్మాణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బి.నిడమానూరు గ్రామంలోని జగనన్న కాలనీ నిర్మాణాలను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ఇప్పటివరకు గృహ నిర్మాణాలు చేపట్టకుండా ఉంటే తక్షణమే పనులు ప్రారంభించాలన్నారు. లేకుంటే వారికి ప్రభుత్వం అందించిన ఇంటి నిర్మాణ పట్టాలను రద్దు చేయడం

జరుగుతుందన్నారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను సైతం త్వరితగతిన పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సచివాలయం లోని రికార్డులను పరిశీలించారు. చదలవాడ సచివాలయంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పేరయ్య, డి ఈ శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యంగా వైసీపీ పాలన

కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో పేదల అభ్యున్నతే లక్ష్యగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని కనిగిరి శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మోపాడు సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచి చప్పిడి వరలక్ష్మి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నేరుగా అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరములలో అందిన సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకున్నారు. అర్హత ప్రామాణికముగా గుర్తించి పార్టీలకు అతీతముగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. ముందుగా రిజర్వాయర్ వద్ద గల గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య పాల్గొన్నారు.

బీజేపీని సాగనంపుదాం- దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపి మోదిని సాగమంపుదామని దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. శుక్రవారం సీపీఐ ప్రచార బేరి 8వ రోజు హనుమంతునిపాడు మండలంలోని హెచ్‌ఎంపాడు, వేముల పాడు, నందనవనం, తురకపల్లి, తిమ్మారెడ్డిపల్లి, ముప్పాల్లాపాడు, హాజీపురం దొడ్డిచింతల, కిష్టంపల్లి గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదల నుంచి పన్నులు వసూలు చేస్తూ ఆదానిలాంటి కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం పేదలను పట్టించుకోకపోవడం లేదని ఎన్నికల ముందు మోడీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తకుప్పలో పడేసారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల కార్యదర్శి జి.పి. రామారావు, రైతు సంఘం జిల్లా నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు,గుండా బత్తిని రమణయ్య, రాచూటి రామయ్య,సిద్దయ్య, వెంకటయ్య, జకరయ్య,రాజ్యం, వీరబ్రహ్మం, బ్రహ్మం పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై సమావేశం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగనన్న గృహ నిర్మాణంపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో జగనన్న గృహ నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేయడానికి ప్రయత్నించాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభం అయిన గృహాలు త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బెల్లంకొండవారి పాలెం గ్రామంలో రామాలయం పక్కన గ్రామ సర్పంచ్ పి.సుమలత శ్రీకాంత్‌రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇటీవల వడగాల్పులు వీస్తునడం వల్ల గ్రామంలోని ప్రజల, రోడ్డు మార్గంలో ప్రయాణించే ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు సర్పంచ్ సుమలత శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి ,గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న నువ్వే మా నమ్మకం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో శుక్రవారం మైనార్టీ వైసీపీ యువనేత సయ్యద్ సైదా జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా తూర్పు గంగవరం గ్రామపంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో ముస్లిం వీధి నందు ప్రతి ఇంటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయా లేదా అనే దానిపై ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారుల నుండి వారి ఇష్టాన్ని తెలుసుకుంటూ ప్రతి ఇంటికి పాంప్లెట్లు, స్టిక్కర్లు అందించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేశారు.

ప్రకృతి సాగు సులభతరం

విశాలాంధ్ర-తాళ్లూరు : మహిళా రైతుల సహకారంతో ప్రకృతి సాగు సులభతరం అవుతుందని గ్రామ సర్పంచ్ సిహెచ్ సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు శనివారపు శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని నాగం బొట్ల వారి పాలెం గ్రామంలో శుక్రవారం ప్రకృతి సాగు, చిరుధాన్యాల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ రైతులకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ప్రజలకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి రంజాన్ శుభా కాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలు మరియు నమాజులతో శరీరాన్ని శుష్కింపచేయడం వలన అరిషడ్వ ర్గాలు నశించి ప్రశాంతత, ఆధ్యాత్మికత, మతసామరస్యం, సోదరభావం, దానగుణం, సహనం, సత్య ప్రవర్తన పెంపొందుతాయి. ఈ మాసంలో స్వచ్ఛమైన మనస్సుతో అల్లా దయ, కరుణకు ప్రార్ధనలుచేయడం, చేసిన పాపాలకు క్షామాపణ కోరడం, మరియు నరకంనుండి విముక్తి కొరకు అల్లాను ప్రార్ధించడం వలన అల్లా విముక్తి కల్పిస్తారన్నారు. జిల్లా లోని ముస్లింలు ముఖ్యంగా పేదలకు దానాలు, ఉపవాస దీక్షలు మరియు నమాజులతో రంజాన్ పండుగను ఆనందంగా జరుపు కోవాలని కోరుచూ ముస్లిం సోదరులకు, ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ లతీఫ్

విశాలాంధ్ర-కనిగిరి : మాసమంత దైవచింతనతో ఉపవాస దీక్ష దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలను మాజీ అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ లతీఫ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ మానవ సమానత్వానికి, సామరస్యానికి, సహృదయానికి, కరుణకు, సౌభ్రాతత్వానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ ఈద్ ముబారక్ అని తెలిపారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలతో పాటు కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

- ఎస్సై డి రాజారావు



విశాలాంధ్ర-పొన్నలూరు : ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎస్సై డి.రాజారావు అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సహోదరులందరూ నిష్టతో అల్లాను ప్రార్థిస్తారని అన్నారు. అదేవిధంగా ప్రవక్త అందించిన సందేశం మానవాళికి అనుసరణీయమని అన్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు మంచి జరగాలని అల్లాను ప్రార్థిస్తున్నానని అన్నారు. మండలంలోని ప్రతి ముస్లిం సోదరుడికి రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

దారపనేని చంద్రశేఖర్

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండు వేసవి కాలంలో 30 రోజులు కఠోర దీక్షతో ఉప వాసాలు ఉన్న ముస్లిం సోదరులు ఎంతో పుణ్యాత్ములని అతి పవిత్రంగా జరుపుకునే ఈదుల్ ఏ ఫితర్‌ను పురస్కరించుకొని ప్రతి ముస్లిం సోదరుడు రంజాన్ పండుగ రోజున నమాజులు చేసి ఆ మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు పొందుతారని, తతాలితంగా జీవితంలో చేసిన కర్మ భోగాలు తొలగి పుణ్య భోగాలకు ద్వారం ఆసన్నమవుతుందని దారపనేని పేర్కొన్నారు.

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రంజాన్ పండుగ శుభాకాంక్షలు సందర్భంగా హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ కనిగిరి నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ హనుమంతునిపాడు మండల సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులందరూ నిష్టతో అల్లాను ప్రార్థిస్తారని వారు అన్నారు. అదేవిధంగా ప్రవక్త అందించిన సందేశం మానవాళికి అనుసరణీయమని మరియు ప్రతి ఒక్క ముస్లిం సహోదరులకు మంచి జరగాలని అల్లాను ప్రార్థిస్తున్నానని అన్నారు.

ఎంపీపీ సావిత్రి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రంజాన్ పండుగ శుభాకాంక్షలు సందర్భంగా హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి కనిగిరి నియోజకవర్గ ముస్లిం సోదరు లందరికీ, హనుమంతునిపాడు మండల సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ సావిత్రి మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులందరూ నిష్టతో అల్లాను ప్రార్థిస్తారని వారు అన్నారు.

టీడీపీ నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలోని ముస్లిం సోదరులందరిఉ, కనిగిరి నియోజకవర్గ సోదరుందలరుకు రంజాన్ పర్వదినం సందర్భంగా శుక్రవారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సహోదరు లందరూ నిష్టతో అల్లాను ప్రార్థిస్తారని అదేవిధంగా ప్రవక్త అందించిన సందేశం మానవాళికి అనుసరణీయమని అన్నారు.

మోదీ విధానాలకు వ్యతిరేకంగా బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలో ఈనెల 23వ తేదీన నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల మోడీని గద్దింపుదామన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయ వలసిన సమయం అయిందన్నారు. అదాని, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచుపెడుతున్నారన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణచివేస్తున్నారు. నాడు అనేకమంది త్యాగదనులు బ్రిటిష్ వలస పాలనను ఎదిరించి తరిమికొట్టి మనకు స్వతంత్రం తెచ్చారన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు మన బతుకుల్లో మంటలు రాజేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు : అదానీ అక్రమాస్తులు అనంతర పరిస్థితుల నేపథ్యంలో బిజెపి సాగిస్తున్న వేధింపులను నిరశిస్తూ, రాహుల్ గాంధీకి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో విజయవాడ జింఖానా గ్రౌండ్స్ నందు ఈనెల 24వ తేదీన నిర్వహించ తలపెట్టిన 'జై భారత్ సత్యాగ్రహం' ను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదా మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్,ప్రధాని మోడీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న విధానాలను నిరసిస్తూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర, జిల్లా నాయకులు, మండలాధ్యక్షులు, అన్ని విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొని ఈ నెల 24 వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరుగుతున్న జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారప్రతినిధి శ్రీపతి సతీష్, పీసీసీ సభ్యులు రసూల్, కొండపి నియోజకవర్గ సమన్వయకర్తలు మన్నం ప్రసన్నరాజు, బొద్దు సతీష్, జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు ఉంగరాల శ్రీను పాల్గొన్నారు.

రంజాన్‌తోఫా పంపిణీ చేసిన టీడీపీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సహాయ సహకారాలతో ఒంగోలు నియోజకవర్గంలో 4వేల మైనారిటీ కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఈరోజు 14వ డివిజన్ ఇస్లాం పేటలి కృష్ణ దియేటర్ పక్కన దామచర్ల జనార్ధన్ సతీమణి నాగ సత్యలత చేతుల మీదగా మైనారిటీ సోదర, సోదరిమణిలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో షైక్ కపిల్ బాషా, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్,షైక్ కరీముల్లా, షైక్ అమ్మల్లా, చుండి శ్యాము, షైక్ అల్ల భక్షు,నిడమానూరి రమేష్, నిడమానూరి పావని,షైక్ కాలీషా వలి పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులకు రుణాలు ఇప్పించాలి

విశాలాంధ్ర-దొనకొండ: ప్రతి హౌసింగ్ లబ్ధిదారులకు బ్యాంకుల్లో రుణాలు ఇప్పించాలంటూ జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో ఏపీయం జీ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీసీలు, వీఓఏలతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీల్లో మొత్తం 1038 ఇల్లులు మంజూరవ్వగా ఇందులో నేటి వరకు 755 మందికి బ్యాంకు రుణం రూ.35 వేల చొప్పున అందించటం జరిగిందన్నారు. డ్వాక్రా గ్రూపులో లేని వారిని చేర్పించి వారికి సైతం రుణాలు ఇప్పించాలని సూచించారు. అలాగే జగనన్న పాలవెల్లువ కేంద్రాలు మండలంలో 27 మంజూరవ్వగా అందులో మొదటగా 6 కేంద్రాలు అమలవుతున్నాయన్నారు. అనంతరం గ్రామ సంఘం లోని సభ్యురాలు నాగమణికి జగనన్న ఇంటికి స్లాబ్ నిమిత్తం లక్ష రూపాయల నగదు డీపీఓ చేతులపై అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఏపీయం వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం

విశాలాంధ్ర - దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురు దొనకొండ పంచాయతీ తరుపున ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీపీఓ జీవీ నారాయణరెడ్డి సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ ఎమ్మెల్యే వేసవిలో ప్రజల దాహార్తీ తీర్చేందుకు స్వచ్ఛమైన తాగునీటిని పంచాయతీ వారు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం దొనకొండకు వచ్చే ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. మొదటి రోజున మజ్జిగ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్, జడ్‌పీటీసీ యం.సుధాకర్, కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి, బొందల రాజు, భట్టు వెంకటేశ్వర్లు, ఎగ్గోని గురవయ్య, పాకనాటి దానం, కె.రామారావు పాల్గొన్నారు.

గౌతమ బుద్ధ జయంతి సభ కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-సింగరాయకొండ : గౌతమ్ బుద్ధ జయంతి సభ ఈ నెల 30వ తేదీన ఆదివారం సాయంత్రం సింగరాయకొండ రైల్వే స్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రాంగణంలో జరుగుతుందని గౌతమ్ బుద్ధ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద 2586 గౌతమ్ బుద్ధ జయంతి సభకు ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాసక గాంధ్ల హరిప్రసాద్. అంబటి కొండల రావు పుల్ల కూర కిష్టయ్య, సుదర్శ బాలయ్య. దామవరపు రాంబాబు, ఏ.శ్రీనివాసులు, ఎం.రమణయ్య, సుదర్శన్ కోటేశ్వరరావు, ఎస్ సుబ్బారావు, చిరంజీవి చానమాల కోటేశ్వరరావు, టి.అశోక్‌బాబు, కసు కుర్తి రాజు. ధన్యాసి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.